తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
25 నవంబర్ 2025
పేజీలు : 13

# మహిళా సాధికారతే లక్ష్యం

**దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**





**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 (జనం సాక్షి)**

భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధు సూదన్ రెడ్డి అన్నారు.

భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల శ్రేయస్సు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, వడ్డీ లేని రుణాలు, మహిళ సంఘాలకు అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణ, పెట్రోల్ బంకులు, ఐదు వందలకే గ్యాస్ సీలిండర్, మహిళ క్యాంటీన్లు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. *మిగతా 11లో..*





# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

**మక్తల్, నవంబర్ 24 (జనంసాక్షి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 1వ తేదీన మక్తల్ పర్యటనకు రానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డిలు కలిసి మక్తల్ మండలంలోని గొల్లపల్లి గ్రామ శివారులో ఏర్పాటు కానున్న సీఎం సమావేశ స్థలాన్ని పరిశీలించారు.

వేదిక వద్ద బందోబస్తు, హెలిప్యాడ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు, భద్రతా పరమైన అంశాలు, ప్రజల రాకపోకల కోసం బ్యారికేడింగ్ వంటి ముఖ్యమైన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సంబంధిత విభాగాలకు సూచించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండడంతో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు డిఎస్పీ తెలిపారు.

## సమైక్యతా స్ఫూర్తి సర్దార్ పటేల్ : ఎంపి, కలెక్టర్



11లో

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి టౌన్ నవంబర్ 24 (జనం సాక్షి)**

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 76 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ... ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే ప్రజల ప్రాధాన్య సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి డి.ఆర్.ఓ పద్మజ రాణి అధికారులు పాల్గొన్నారు.



# 16 మేకలు మృతి

**- అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో పోలీసులకు ఫిర్యాదు**

**న్యాల్ కల్, నవంబర్ 24, (జనం సాక్షి) :**

అనుమానాస్పద స్థితిలో 16 మేకలు మృత్యువాత పడ్డ సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, ఖలీల్ పూర్ గ్రామం లో సోమవారం మధ్యాహ్నం చోటు చేసు కుంది. బాధితుడు మేతరి సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారీగా సోమవారం ఉదయం గ్రామ శివారులోని వెంకట్ రెడ్డి వ్యవసాయ పొలం, నిర్జీవ ప్రదేశంలో మేపేందుకు 16 మేకలను తీసుకెళ్లాడు. గత నాలుగైదు రోజులుగా వెంకట్ రెడ్డి వ్యవసాయ పొలం వద్దే మేకలను మేపుతుండేవారు. సోమవారం మధ్యాహ్నం చెరుకు పొలం సమీపానగల గడ్డి ఒరంపై ఉన్నట్టుండి16 మేకలు మృతి చెందాయి. మృతి చెందిన మేకలు తిన్న పశుగ్రాసాన్ని నోటిలోంచి వెదజల్లుతూ అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతి చెందిన విషయాన్ని పశువైద్యాధికారికి వివరించారు. అనంతరం స్థానిక హద్దునూర్ పోలీసులకు బాధితుడు మేతరి సంజీవ్ ఫిర్యాదు చేశాడు. పశు వైద్యాధికారులతో చర్చించి విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై సుజిత్ తెలిపారు.

# పోయిన మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 24 (జనం సాక్షి)**

మహబూబ్ నగర టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొత్తం 110 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహకారంతో ట్రేస్ చేసి, ఈరోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో బాధితులకు జిల్లా ఎస్పీ డి. జానకి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ఎలా పని చేస్తుంది, మొబైల్ ఫోన్ కోల్పోయిన వెంటనే ఐ యమ్ ఈ ఐ నంబర్ ఆధారంగా ఎలా బ్లాక్ చేయాలి, ట్రేస్ చేయాలి, తిరిగి యజమానికి చేరే ప్రక్రియ ఎలా జరుగుతుందో ప్రజలకు వివరించారు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ వ్యవస్థ దేశవ్యాప్తంగా మొబైల్ ట్రాకింగ్‌ను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మార్చిందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న కారణంగా ప్రతి పౌరుడు డిజిటల్ సురక్షపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనవసరమైన లింకులు ఓపెన్ చేయకూడదని, తెలియని నంబర్లకు పంపే ఓటిపిలు, యుపిఐ పిన్, బ్యాంక్ వివరాలు ఎప్పటికీ షేర్ చేయకూడదని, ఫేక్ యాప్స్, ఫిషింగ్ లింకుల నుండి దూరంగా ఉండాలని, ఫేస్ బుక్ ఇన్స్టాగ్రామ్ లలో లోన్స్ ఇస్తామని అనవసరమైన లింకులు క్లిక్ చేయకుండా బ్యాంక్‌ల ద్వారా నేరుగా వెళ్లి తీసుకోవాలని తెలిపారు.

ప్రజల స్పందనను తెలుసుకునేందుకు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్పీ సిసి రామ్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐ కృష్ణయ్య, ఐటీ సెల్ ఎస్ఐ రవి, టూ టౌన్ ఎస్ఐలు, ఐటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ.1.16 లక్షలు విరాళం

**- వెల్దండ సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు**

**చారకొండ,నవంబర్ 24(జనంసాక్షి)**
మండలంలోని జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు రూ.1.16 లక్షలు(1లక్ష 16వేల రూపాయిలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రావును శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నూర్ పాల్ నాయక్,ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్,మాజీ వార్డు సభ్యులు వెలిజాల వెంకటేష్,ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ వెంకటయ్య, కిరణం షాపు వెంకటయ్య,లైన్ మెన్లు వెంకటయ్య, శ్రీనివాసులు ఆర్టీసీ సైదులు,రమేష్,పరుశురాం,నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న**





**సదాశివపేట నవంబర్24(జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న ఇందిరమ్మ చీరలను సోమవారం మండలంలోని ఎల్లారం, కంబాలపల్లి, వెంకటాపురం, ఆత్మకూర్, నంది కంది, మద్దికుంట, తంగేడ పల్లి, పెద్దాపూర్, మాచిరెడ్డిపల్లి, ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మహిళల ఆత్మగౌరాన్ని పెంపొందించేలా రాష్ట్ర ప్రభుత్వం పొదుపు సంఘాల లోని మహిళలకు అందిస్తున్న చీరలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అధికారులకు సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడుపాటునందిస్తుందన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**సదాశివపేట నవంబర్ 24(జనం సాక్షి) :** సదాశివపేట మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ 2025 లో ప్రథమ స్థానం సాధించిన జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు రోహన్ రెడ్డి, తహెరా యూసుఫ్, కాజా మొయినుద్దీన్‌లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అభినందించారు. సదాశివపేట పట్టణ, మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన జీనియస్ స్కూల్ విద్యార్థులను సోమవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శాలువలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ విజేత ఉమ్మడి మెదక్ జిల్లా టీం సభ్యురాలు, జీనియస్ విద్యార్థి అక్షరా ను కూడా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్దనాగునాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రీతి, బిఆర్ఎస్ బరాడి శివ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 24 (జనం సాక్షి)**
తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి లో అర్హులైన కార్మికులందరూ తమ పేర్లను నమోదు చేసుకుని, బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. సంక్షేమ మండలి బీమా పెంపు అవగాహన సదస్సు కార్యక్రమం కు సంబం ధించిన కరపత్రాలు, గోడపత్రికలను సోమవారం కలెక్టర్ చాంబర్లో సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో సహజ మరణం పొందిన కార్మికులకు రూ. లక్ష బీమా అందుతుండగా, ప్రస్తుతం రూ.2 లక్షల బీమా డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించే వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు బీమా పెంచడం జరిగిందన్నారు. సహజ



మరణానికి సంబంధించి లేబర్ గుర్తింపు కార్డు, ఆధార్ ఒరిజినల్ కార్డు,మరణ ధ్రువీకరణ పత్రం,నామిని ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకం కాపీ, ప్రమాద మరణానికి సంబంధించి అదనంగా ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్టును మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని,లబ్ధి పొందాలని సూచించారు. సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్,అబ్రహం పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 24(జనం సాక్షి):**
యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయనీ జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ అన్నారు.నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్ లో రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు.టోర్నమెంట్ ప్రారం భోత్సవ కార్యక్రమంలో ఎస్పీ క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించి, స్వయంగా క్రికెట్ ఆడి ఆటగాళ్లతో కలిసి క్రీడా వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఎస్పీ బ్యాటింగ్ చేయడంతో స్టేడియంలో హర్షధ్వానాలు మార్మోగాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ' 'క్రీడలు క్రమశిక్షణ, టీమ్ వర్క్, సహనాన్ని పెంపొందిస్తాయి. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే క్రీడలు యువతనీ సరైన దిశగా నడిపిస్తాయి.యువతలో ప్రతిభను వెలికితీయడం, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మిం చడం కోసం ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ముఖ్యమని" అన్నారు.ఈ ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లా వ్యాప్తంగా 30 టీమ్స్ పాల్గొంటుండటంతో పాటు మీడియా రెవెన్యూ, పోలీసు,మీడియా, డాక్టర్లు, లాయర్ కూడా పాల్గొ నడం విశేషం. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువత టీమ్‌లు పోటీపడుతున్న ఈ వేదిక ద్వారా ప్రతిభావం తులైన క్రీడాకారులు, ఫ్రెండ్లీ వాతావరం అలవడుతుందని ఎస్పీ పేర్కొన్నారు.క్రీడాకారులు ఎల్లప్పుడూ క్రీడాస్ఫూర్తిని, నైతిక విలువలను, శాంతి-పరస్పర గౌరవ భావనను పాటించాలని సూచించారు. యువతను మత్తు పదార్థా లకు దూరంగా ఉంచి, క్రీడల వైపు దారి చూపడం ఇప్పుడు అత్యవసరం. ఇలాంటి కార్యక్రమాలు వారికి సరైన దృక్ప థం, ఆరోగ్యకరమైన జీవన శైలి అందించడానికి గొప్ప సాధనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, క్రీడాకారులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి 141 ఫిర్యాదులు



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 25 (జనం సాక్షి)**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావులతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం 141 అర్జీల్లో,106 అర్జీలు రెండు పడకల ఇండ్లకు సంబంధించగా, మిగతా 35 అర్జీలు రెవెన్యూ, ఇతర విభాగాలకు సంబంధించి స్వీకరించినట్లు తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసుల వేగవంతమైన స్పందన

**సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు బాధితులకు తక్షణ న్యాయం కల్పించాలి**

**జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 24 (జనం సాక్షి ):** మహబూబ్నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి మొత్తం 19 మంది అర్జీదారుల వినతులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపైనా వెంటనే స్పందించిన ఎస్పీ గారు సంబంధిత స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం ఆలస్యం కాకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావడం, వారి సమస్యలకు సమయానుకూల పరిష్కారం లభించడం మా ప్రధాన లక్ష్యం. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదు మర్యాదపూర్వకంగా స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించడం జరుగుతోందిఅని తెలిపారు. ప్రజా భద్రత, ప్రజా న్యాయం కోసం మహబూబ్నగర్ జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని పేర్కొన్నారు.



# చీరలు మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో నవంబర్ 24 జనం సాక్షి**

ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం గోపాలపేట, రేవల్లి మండలాలకు సంబంధించి గోపాలపేట మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు.ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు.18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గానికి తొలి విడత లో 3500 ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా గత పదివేలలో ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను అందజేసింది అని చెప్పారు. అంతేకాకుండా రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం అందిస్తుందని గుర్తు చేశారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి లో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, అదనపు డి ఆర్ డి ఓ సుజాత, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, మండల నాయకులు సత్య శిలా రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు**

**సదాశివపేట నవంబర్ 24 (జనం సాక్షి)**

యువత వ్యాపార రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే కంటిస్టెంట్ అభ్యర్థి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు అన్నారు. పట్టణంలోని సాయిబాబా ఆలయం సమీపంలో నిర్వాహకులు టీ. కార్తిక్ అండ్ మేనేజ్మెంట్ నూతనంగా ఏర్పాటుచేసిన మూన్ లైట్ కేఫ్ అండ్ బాక్స్ క్రికెట్ ను సోమవారం పులిమామిడి రాజు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఎవరిపైన ఆధారపడకుండా స్వయం ఉపాధి శక్తితో పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరికి డబ్బుతో పాటు ఫిట్నెస్ పై దృష్టి సాధించాలన్నారు. కార్యక్రమంలో తాలెల్మ రాము, శివ, చంద్రశేఖర్, పవన్, నవీన్, బిళ్ళ కంటి శ్రీనివాస్, సోమ శంకర్, అనిల్, పిఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

**26న శ్రీ వీరాంజనేయ స్వామి, ధ్వజస్తంభ ప్రతిష్టాపన**

**వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు నర్సింలు**



**సంగారెడ్డి, నవంబర్ 24 (జనం సాక్షి)**

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలుగా దోహదపడుతున్నాయని వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో ప్రశాంతతకు ఆలయాలు నిలయాలుగా మారి ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకెళ్తున్నాయని అన్నారు. భగవత్ నామస్మరణతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని ఆయన అన్నారు. ఈనెల 26 బుధవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని హనుమాన్ నగర్ లోని శ్రీ వీర ఆంజనేయస్వామి పునః ప్రతిష్టాపన, వాహన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ, భక్త ,భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. సదాశివపేట పట్టణంలోని భక్తులు కాకుండా చుట్టుపక్కల మండలాల భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు భద్రత కోసం చెట్ల తొలగింపు చర్యలు

**హుస్నాబాద్, నవంబర్ 24, జనం సాక్షి:**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు మీదకి వచ్చిన చెట్లను తొలగించే చర్యలు చేపట్టినట్టు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం, మండలంలోని పోతారం(ఎస్)–మీర్జాపూర్ రోడ్డులో రహదారి మార్గానికి అడ్డంగా, ప్రమాదకరంగా పెరిగిన చెట్లను ట్రాక్టర్, పోలీసు సిబ్బంది సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు పక్కన పెరిగిన చెట్లు గుబురుగా ఉండడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోగా, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలి పారు. ఇటువంటి ప్రమాదాలు తీవ్రమైతే ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు. వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదని, అలాగే ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్, కానిస్టేబుల్ సంపత్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం



**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి బ్యూరో నవంబర్ 24 జనం సాక్షి :** సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మరికుంట మెడికల్ కాలేజీ సమీపంలో 20 ఎకరాలలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నూతన ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల, కళాశాలను రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం రూ. 50 కోట్లతో నూతన భవనాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రస్తుతం నిర్మించబోయే కొత్త ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం వనపర్తి లో ఉన్న చారిత్రక రాజభవనం నిర్మాణ శైలిని పోలి ఉంటుందని అన్నారు.రాబోయే సంవత్సర కాలంలో ఈ పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థుల కు అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు ముమ్మరం చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సాయి చరణ్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్**

**వనపర్తి బ్యూరో నవంబర్24 జనంసాక్షి**



ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సి.యం ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంటున్నాయని వాటిని వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు,ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 30 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## లావు(దొడ్డు)వడ్లు కొనుగోలు చేయాలి

- బి.ఆర్.ఎస్ డిమాండ్

**వనపర్తి బ్యూరో నవంబర్ 24 జనంసాక్షి:** జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో లావు వడ్లు కొనుగోలు చేయడం లేదని బి.ఆర్.ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజులుగా మార్కెట్‌కు తెచ్చిన లావు వడ్లు కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు హరిగోస పడుతున్నారని, వెంటనే లావు వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం,ప్రధాన కార్య దర్శి గంధం.పరంజ్యోతి,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, మాధవ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,రామకృష్ణ వాల్మీకి,టీక్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించి రూ.10వేల సాయం చేసిన రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 24 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు గ్యాస్ సిలిండర్ పేలి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న కేఆర్ఆర్ ట్రస్ట్ అధినేత కరెడ్ల రాజేశ్వర్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్పరామర్శించి ధైర్యం కల్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10,000 వేల ఆర్థిక సాయం అందజేశారు.



## ఆడపిల్లలకు అండగా నాగర్ కర్నూల్ జిల్లా షీ టీం

**నాగర్ కర్నూల్, నవంబర్ 24(జనంసాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గగ్గలపల్లి గ్రామం, నాగర్ కర్నూల్ మండలంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షి టీం బృందం మాట్లాడుతూ, అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, లైంగిక దాడికి పాల్పడిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ఇంచార్జి రజిత హెచ్చరించారు. అమ్మాయిలు మహిళలు ఎవరికి ఏ ఇబ్బంది ఏదురైన వెంటనే షీ టీం నెంబర్ కి 8712657676 కాల్ చేయలని చెప్పారు. మొబైల్ ఫోన్ మాయలో పడి చాలా మంది తమ సమయాన్ని వృధా చేసుకుంటున్నారు, మరియు సైబర్ వలలో చిక్కుకొని తమ విలువైన సమయాన్ని, సొమ్మును పోగొట్టు కుంటున్నారు. దయచేసి ఆన్లైన్ లో జాగ్రత్త గా ఉండాలని సైబర్ క్రైమ్ ఎస్పీ రమాదేవి వివరించారు. భరోసా కేంద్రం ద్వారా బాధితులకు పోలీసు సహకారమే కాకుండా న్యాయపరమైన, వైద్యపరమైన సహాయం అందించడంతో పాటు సానుకూల వాతావరణంలో వారికి అవసరమైన కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. అని భరోసా సపోర్ట్ పెర్సన్ శ్వేవి వివరించారు. ఇతరుల మాయమాటలు నమ్మి చాలా మంది బాధితులు తమ జీవితాలు ప్రమాదపు అంచులోహ్యూమన్ ట్రాఫికింగ్ లో పడిపోతున్నారు. మన జిల్లాలో హ్యూమన్ ట్రాఫికింగ్ కూడా పని చేస్తోంది అని హెచ్‌టియు మెంబెర్ జానకి రాములు వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం మెంబెర్స్ వెంకటయ్య, వెంకటనాయక్, రాజశేఖర్, టీచర్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




### బిజెపి నాయకుల ఆధ్వర్యంలో

# ప్రయాణికులకు బెంచీలు ఏర్పాటు

- శిరసనగండ్ల, అయోధ్య నగర్ బెంచీలు ఏర్పాటు
- బిజెపి నాయకులు ఇర్లపల్లి పెద్దిరాజు
- బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలమోని కృష్ణ

**చారకొండ, నవంబర్ 25 (జనంసాక్షి)** మండల పరిధిలోని సిరసనగండ్ల గ్రామ పంచాయతీ, అయోధ్య నగర్ గుట్ట బస్టాండ్ దగ్గర సోమవారం ప్రయాణికులు కూర్చునేందుకు20 బెంచీలు వేయించిన సిరసనగండ్ల గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ ఉపాధ్యక్షుడు ఈర్లపల్లి పెద్దిరాజు.

ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడు తూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వచ్చే భక్తులకు బస్టాండ్ సమీపంలో కూర్చోవడానికి బెంచీలు లేక నిలుచుని బస్సు కొరకు ఎదురుచూస్తున్న తరుణంలో ప్రయాణికులకు ఇబ్బందిగా కలవకుండా తన వంతు సహాయంగా బెంచీలను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చారకొండ మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ, మండల ఉపాధ్యక్షులు కామోజీ శ్రీకాంత్,( గామ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, చంద్రారెడ్డి, నరేష్ యాదవ్,శ్రీను యాదవ్,శరత్, మోహన్, అంజి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరలకు అన్యూహ స్పందన

- సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు
- రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి

**మునిపల్లి, నవంబర్ 24 (జనం సాక్షి)** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలకు అన్యూహ స్పందన లభిస్తుందని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను మండల కేంద్రమైన మునిపల్లి తో పాటు మల్లారెడ్డి పేట్, బుస్సారెడ్డి పల్లి, మల్లికార్జున పల్లి, హైద్లపూర్,అల్లాపూర్ తక్కడపల్లి,బోడపల్లి, చిన్న చెల్మడ, ఖమ్మం పల్లి,పోల్కంపల్లి, గొర్రెఘట్, గోపులారం,బుదేరా,ఇబ్రహీం పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను మహిళా సంఘాల వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలకు మంచి స్పందన లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా చీరలు పొందిన మహిళలు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి మండలంలోని వివిధ పంచాయతీ పరిధిలో స్వయం సహాయక సంఘం ఆడబిడ్డలకు'పుట్టింటి సారె' మాదిరిగా ఆత్మ గౌరవంతో కూడిన నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్, నాయకులు రుద్ర కృష్ణ, మక్సూద్ పటేల్, ఎంపీడీఓ, డీటీ ప్రదీప్, ఏపీఎం నర్సింలు, సీసీలు సంగమేశ్వర్, శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు రసూల్ పటేల్ మునిపల్లి మండల సీనియర్ నాయకులు నాయకోటి సంగమేష్, కాంగ్రెస్ పాల్గొన్నారు.



## నేడు ఆదిశిలాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**మల్దకల్ నవంబర్ 24 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఈనెల 25 నుండి వచ్చేనెల 6వ తేదీ వరకు ఆది శిలా క్షేత్రంలో శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతా యని ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు, ఈవో చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం బ్రహ్మోత్స వాలు ప్రారంభించి స్వామి వారిని కుమ్మరి వీధికి తీసుకెళ్తారు. 2న కళ్యాణోత్సవం, 3నస్వామివారి తెప్పోత్సవం, 4న మహా రథోత్సవం కార్యక్రమం జరుగుతున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర నలుమూ లల నుండి భారీ ఎత్తున భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారికి దాసంగాలు పెట్టి మొక్కుబడులు తీర్చుకుంటారు. ఇప్పటికే దేవాలయ శాఖ అధికారులు ఏర్పాట్లను చక చక చేస్తున్నారు.

## స్వయం సహాయక సబ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

**నాగలిగిద్ద నవంబర్ 24 (జనం సాక్షి)** నాగలిగిద్ద మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక సబ్యులకు చేనేత కార్మికుల ద్వారా చేసిన చేనేత ఇందిరా మహిళ శక్తి చీరలు నగలిగిద్ద డిప్యూటీ తాసిల్దార్ శివకృష్ణ, ఐకెపి ఎపిఎం నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మనూర్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని స్వయం సహా యక సభ్యులకు ఇందిరా మహిళ శక్తి ద్వారా చేనేత చీరలను పంపిణీ చేయడం చాలా గొప్పం విషయం మరియు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు వ్యాఖ్యానించారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మరియు స్వయం సహాయక సభ్యుల రుణాలు మాఫీ చేయడం, వడ్డీ లేని రుణాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, ఎంపిటిసి పండర్నాథ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ కుమార్ పటేల్, జదవ్ నారాయణ, రహీం, తదితరులు, ఆయా గ్రామాల సహాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ కర్తవ్యం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**రాజాపూర్, నవంబర్ 24(జనంసాక్షి) :** మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన , స్వయం సహాయక సంఘాల మహిళలకు యునిఫాం చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పాల్గొని యూనిఫాం చీరలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి కార్యక్రమం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ కార్యక్రమాన్ని ప్రతి పక్షాలు ఎందుకు పెట్టారని, కొందరు సోషల్ మీడియా లో అపహాస్యం చేసే ప్రయత్నం చేశారు.కానీ ఈరోజు మహిళాలు తాము చేసుకునే చిరు వ్యాపారాలకు హైదరాబాద్‌కు వెళ్లి హోల్ సెల్ ధరలకు తెచ్చి పల్లెల్లో తక్కువ ధరలకు అమ్ముతున్నారు.

అంటే ఉచిత బస్సు ప్రయాణం ఉన్నందుకు మహిళా సంఘాల వారు బ్యాంకులకు వెళ్ళాలన్నా, తాము స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులను ఇతర ప్రాంతాల్లో మార్కెట్ లకు తీసుకొని వెళ్ళి మార్కెటింగ్ చేసుకోవడానికి ఉచిత బస్సు ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు.

ఇలా ఏ కార్యక్రమం ప్రారంభించిన



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలకు ప్రాధాన్యం ఇస్తుందని, వారి అభివృద్ధే మా కర్తవ్యం అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. అందుకే ఈరోజు మహిళా సంఘాల మహిళలకు ఒకే డిజన్, ఒకే కలర్‌తో ఇందిరమ్మ చీరలు అందివ్వడం జరిగిందని మహిళా సంఘాల మహిళాలు ఏ కార్యక్రమంలో పాల్గొన్న ఒకే రకమైన యునిఫాం ఉండటంతో సమాఖ్య మహిళాలకు ఒకవిధమైన గౌరవం లభిస్తుంది అని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన మహిళాలకు తెల్ల రేషన్ కార్డ్ ఉన్న అందరికి ఈ చీరలు పంపిణీ చేయడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అశ్విని, వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, తహశీల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఎంపీఓ వెంకట్రాములు, ఎపిఎం, శ్రీనివాస్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, పోలేపల్లి యాదయ్య, నరహరి, గోనెల రమేష్, విక్రమ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకట్, శివకుమార్, మోటె సత్యం, శ్రీశైలం యాదవ్, సత్యం కృష్ణయ్య పాల్గొన్నారు.

## ప్రజానాట్య మండలి బొల్లారం గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**వీపనగండ్ల, నవంబర్ 25 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ప్రజానాట్యమండలి కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు కాకం ఆంజనేయులు ప్రజానాట్య మండలి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెమోని శివసహాయ కార్యదర్శి కురుమయ్య ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతయ్య, సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజానాట్యమండలి యొక్క విశిష్టతను, నిరంతరం ఏవిధంగా ప్రజల కొరకు పాటుపడుతుందో,అనేక అంశాలపై ప్రజలకు ఎట్లా చైతన్యం రగిలిస్తుందో వివరించారు. జిల్లా కార్యదర్శి మల్లెమో ని శివ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళాకారులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారిని చైతన్య పరుస్తూ అవినీతికి దోపిడీకి వ్యతిరేకంగా ఉండాలని, అనునిత్యం ప్రజల పాటే పాడాలని సూచిస్తూ ప్రజానాట్యమండలి భవిష్యత్తు కర్తవ్యాలను తీర్మానించడం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బొల్లారం గ్రామ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజానాట్య మండలి బొల్లారం గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్,కార్యదర్శి సురేష్,ఉపాధ్యక్షుడు కృష్ణయ్య,సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, గ్రామ కమిటీ సభ్యులు నాగరాజు, కురుమయ్య, మధు,శ్రీకాంత్,వినోద్,రంగస్వామి, రాణి,వెంకటమ్మ, బాలపీరు,పరమేష్, క్రాంతి కుమార్,చంద్రశేఖర్,నవీన్, కార్తీక్, వరుణ్,లోకేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు ప్రజానాట్యమండలి భవిష్యత్తు కార్యాచరణలను తీర్మానిస్తూ ప్రజల సమస్యలను వెలుగెత్తి చాటడానికి పాట రూపంలో అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు.

## ఆర్‌ఎస్పి ఆధ్వర్యంలో అల్పాహారం



**న్యాల్ కల్, నవంబర్ 24, (జనం సాక్షి) :** డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (ఆర్ఎస్పి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికలకు అల్పాహారాన్ని అందజేశారు. ఆదివారం న్యాల్ కల్ లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో.. డాక్టర్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా న్యాల్ కల్ మండల సంఘం అధ్యక్షుడు సంగ్రామ్ ఆధ్వర్యంలో బాలికలతో కలిసి జన్మదిన వేడుకను జరుపుకున్నారు. త్వరలోనే వార్షిక పరీక్షలు వ్రాయనున్న బాలికలకు పరీక్ష ప్యాడులను అందజేరున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ శ్రేణులు అరుణ్, అనిల్, మనోజ్, రాజు, సచిన్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సముచిత స్థానం



### జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ

**వీపనగండ్ల, నవంబర్ 25 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 700 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులకు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, వీపనగండ్ల మండల ఏపిఎం మద్దిలేటి ,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి కలవరాలు నరసింహ మాట్లాడుతూ మహిళలకు సముచిత స్థానం ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించిన చీరల పంపిణీ కార్యక్రమం డిసెంబర్ 9 వ తేదీ వరకు ప్రతి మహిళ సంఘం సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు పాటిమిని నాగేశ్వరమ్మ, పెబ్బేటి తిరుపతమ్మ,బుక్ కీపర్ మధుగని నాగయ్య,కట్ట వరప్రసాద్,గ్రామ కాంగ్రెస్ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరలు : కాంగ్రెస్

**కృష్ణ, నవంబర్ 24 (జనం సాక్షి):** మండలం గుడేబల్లూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ మహిళల గౌరవం వారి శ్రేయ స్సును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఆడ బిడ్డలకు సారి చీర పెట్టడం అనేది తెలంగాణ సంప్రదాయం అందుకే ఆడ బిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు రఘు స్వామి, పంచాయతీ స్టాఫ్, కుర్వ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కోమటి సోమ సంతోష, వద్వట్ వేంకటేశ్వష్, అలంపల్లి వేంకటేష్, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## రెండవ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించిన రైతులు



**వీపనగండ్ల, నవంబర్ 24 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ఐకెపి మహిళా సమాఖ్య మండలి ఆధ్వర్యంలో రెండవ వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో రైతులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి ఐకెపి మహిళా మండలి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ఒక కేంద్రమే ఉండడం వలన రైతులు ధాన్యాన్ని అమ్ముకోవడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.గత రెండు సంవత్సరాల నుండి అధికారులకు మా సమస్యలు తెలియజేసిన ఎలాంటి మార్పు లేదని ఇప్పటికైనా అధికారుల స్పందించి రెండవ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శంకర్, హనుమంతు, వెంకట్ రాములు, సుబ్బయ్య, కృష్ణయ్య, నరసింహ తదితర రైతులు కలిసి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

## మంచాల చిరంజీవులును పరామర్శించిన కేపీఆర్

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 24 :** చేర్యాల పట్టణ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నేత మంచాల చిరంజీవులు నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మండల అధ్యక్షుడు కొమ్ము రవి, కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్‌లు పాల లక్ష్మీ నారాయణ, తడక లింగం, సీనియర్ నాయకుడు గూడ రాజిరెడ్డి, కాశెట్టి ఉపేందర్, చింతల మల్లేశం, అరుట్ల వినీత్ తదితరులు ఉన్నారు.





## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**- షేక్ సర్ఫరాజ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు**

**కృష్ణ, నవంబర్ 24 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని కృష్ణ గ్రామ పంచా యతీ కార్యాలయంలో సోమవారం ఐకేపీ, ఏపీఎం వారి సహకారంతో మండల సమాఖ్య మహిళా సంఘాల సభ్యులకు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడిఓ విజయ లక్ష్మి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుకు షేక్ సర్ఫరాజ్, కృష్ణ గ్రామ అధ్యక్షులు సిద్రాం, వివో లక్ష్మి బాయ్, మాజీ సర్పంచ్ రాధ, జిపివో తిరుపతి రెడ్డి , పంచాయతీ కార్యదర్శి నర్సింహ, ఈరన్న, తిమ్మన్న, మహేష్ పాల్గొన్నారు.

## మట్టి రోడ్డుకు మరమ్మతులు

**- జెసిబీతో మరమ్మతులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**



**చారకొండ,నవంబర్ 24(జనంసాక్షి)**

మండలంలోని శిరసనగండ్ల గ్రామం నుండి మాడుగుల మండలం అందుగుల గ్రామానికి వెళ్లే మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డుకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కళ్ళు సురేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి జెసిబి తో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ. 2 లక్షల,40 వేలు మంజూరు కావడంతో శిరసనగండ్ల నుంచి అందుగుల వరకు మట్టి రోడ్డుకు మట్టి పోయించి మరమ్మతులు చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో శిరసనగండ్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేపడుతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుగుల కృష్ణయ్య, బత్తిని సిద్ధార్థ రెడ్డి, చలపతి రెడ్డి,అందుగుల యాదయ్య,గార్లపాటి రవి, ఎన్నమల్ల చెన్నయ్య,రామస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కాలేజ్‌కి మరణించిన విద్యార్థినీల పేర్లు పెట్టాలి

**- డాక్టర్ ప్రేమ్ కుమార్**

**గద్వాల టౌన్ నవంబర్ 24 (జనంసాక్షి):** నూతన నర్సింగ్ కాలేజ్‌కి మరణించిన విద్యార్థినిల పేర్లు పెట్టాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చినా సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగుల ప్రాణాలు కాపాడాల్సిన ఇద్దరు నర్సింగ్ విద్యార్థినీలు ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా దురదృష్టకరమైన విషయమని వారు ఎప్పుడు అందరికీ గుర్తు ఉండెలా లైబ్రెరీకి లేదా హాస్టల్ కి మనీషా,మహేశ్వరి విద్యార్థినీల పేర్లు పెట్టడం వల్ల వారిని గుర్తించుకున్నవాళ్లం అవుతామని అన్నారు.



## న్యాయవాద రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తాం

**న్యాయవాది ఎన్.పి. వెంకటేష్**

**నాగర్‌కర్నూల్, నవంబరు 24(జనంసాక్షి):** న్యాయవాదులపై తరచూ జరుగుతున్న దాడులను అరికట్టేందుకు న్యాయవాద రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయించే దిశగా కృషి చేస్తానని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, ఉమ్మడి జిల్లా సీనియర్ న్యాయవాది ఎన్.పి. వెంకటేష్ వెల్లడించారు. సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బార్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలు ఏడు సంవత్సరాల తరువాత జరుగుతున్న నేపథ్యంలో న్యాయవాదుల్లో భారీ ఆసక్తి నెలకొన్నట్లు తెలిపారు. న్యాయవాదులపై దాడులు, హత్యలు ఆగకపోవడానికి కారణం రక్షణ చట్టం అమలులో లేకపోవడమేనని వెంకటేష్ అభిప్రాయపడ్డారు. తాను రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎన్నికైతే రక్షణ చట్టాన్ని ప్రభుత్వంతో అలాడు పోరాటం చేసి అమల్లోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే 41 సీఆర్పీసీ నిబంధనలను కోర్టు పరిధిలోకి తెచ్చే దిశగా కృషి చేస్తానని అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి ఇన్సూరెన్స్ సౌకర్యం, లైబ్రరీ వసతులు, జూనియర్ న్యాయవాదులకు స్థాయి ఫండ్ వంటి అంశాలను మెరుగుపరిచేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బాబు పియర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హైమద్ అలీ, మాజీ సెక్రటరీ ఏ. పర్వత రెడ్డి, సీనియర్ న్యాయవాదులు జి. శ్రీనివాసులు, బి. స్వామినాథ్, మాధవ లక్ష్మణ్, శాంతయ్య, శంకర్, పూర్ణిమ, పాషా, లక్ష్మయ్య, కళ్యాణ్ బాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి. సునిత

**మహిళలు, పిల్లల రక్షణ-ఆధునిక పోలీసింగ్ ప్రధాన ప్రాధాన్యం**

**డ్రగ్స్ రహిత వనపర్తికై ప్రత్యేక కార్యాచరణ పథకం**

**నేరాలు, అవినీతి, అనైతిక కార్యకలాపాలపై కఠిన చర్యలు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి**

**ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు**

**ప్రజా ఫిర్యాదులకు 24/7 స్పందన**

**వనపర్తి బ్యూరో నవంబర్ 24 జనంసాక్షి**

వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా డి. సునిత, అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.అనంతరం నూతన ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి. కార్యాలయంలో పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తానని తెలిపారు. పారదర్శక పాలన, సమర్థమైన నేర నివారణ, సాంకేతిక ఆధారిత సమాచార వ్యవస్థలతో పోలీసు విభాగాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.ప్రజలకు స్పష్టమైన న్యాయం, వేగవంతమైన సేవ, భద్రతాభావం కల్పించడం పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్ మాఫియా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అవినీతి, అసాంఘిక ప్రవర్తనపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనపర్తి ప్రజల గౌరవం, భద్రత, ప్రశాంతత మా మొదటి ప్రాధాన్యం. మహిళలు, పిల్లలు భయం లేకుండా జీవించే వాతావరణం కల్పించడం పోలీసు శాఖ బాధ్యత. చట్టం ముందు అందరూ సమానమే.ప్రజల నమ్మకం పెరిగితేనే సమర్థ, ప్రభావవంతమైన పోలీసింగ్ సాధ్యం" అని తెలిపారు.ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలు, ప్రమోషన్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. డ్రంక్, డ్రైవింగ్, ఓవర్‌స్పీడింగ్‌పై జీరో టోలరెన్స్ అమలు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. వనపర్తి జిల్లాను రాష్ట్రంలో భద్రతా పరంగా ఒక ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడం లక్ష్యమని స్పష్టం చేశారు.అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులు నూతన ఎస్పీ కి మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.








## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలకు అభివృద్ధి

**- ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్**

**మానవపాడు, నవంబర్ 24 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం.. ఎర్రవల్లి మండల కేంద్రం నుంచి మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో, పల్లె నిర్మల రాజు, బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేర డం జరిగింది. వారికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ .ఏ సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికల్లో గెలవడా నికి కాంగ్రెస్ పార్టీ అందరికీ స్వాగతం పలు కుతుంది అని గ్రామాల్ని అభివృద్ధి చేసుకో వడం కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే మార్గం అని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ. రోజు రోజుకు పట్టు తగ్గుతున్న బిఆర్ఎస్ బలంను పెంచుకుం టున్న కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామా లకు అభివృద్ధి అని ఆయన కొనియాడారు.



# మండల ఓటర్లు మొత్తం 34, 197




**శివ్వంపేట నవంబర్ 24 జనంసాక్షి:** శివ్వంపేట మండల ఓటర్లు అధికారులు వెల్లడించిన ప్రకారం క్రింది విధంగా ఉన్నాయి. (1) అల్లీపూర్ మొత్తం వార్డ్స్ 10, పురుష ఓటర్లు 702, మహిళా ఓటర్లు 725, మొత్తం ఓటర్లు 1427, (2) భీమ్లాతండా 8 వార్డ్స్ 8, పురుషులు 267, మహిళలు 266, మొత్తం 533, (3) భిజిలిపూర్ వార్డు లు 8, పురుషులు 331, మహిళలు 345, మొత్తం 676, (4) భిక్యా తండా వార్డులు 8, పురుషులు 291, మహిళలు 294, మొత్తం 585, (5) భోజ్య తండా వార్డులు 8, పురుషులు 189, మహిళలు 216, మొత్తం 405, (6) చండి వార్డులు 8, పురుషులు 555, మహిళా 569, మొత్తం 1124, (7) చెన్నాపూర్ వార్డులు 8, పురుషులు 292, మహిళలు 308, మొత్తం 600. (8) చిన్నగొట్టిముక్క వార్డులు 10, పురుషులు 687, మహిళలు 718, మొత్తం 1405, (9) దంతాన్ పల్లి వార్డులు 8, పురుషులు 340, మహిళలు 343, మొత్తం 683. (10) దొంతి వార్డులు 12, పురుషులు 1183, మహిళలు 1306, మొత్తం 2489, (11) ఏదుల్లాపూర్ వార్డులు 8, పురుషులు 223, మహిళలు 235, మొత్తం 458. (12) గంగాయిపల్లి వార్డులు 8, పురుషులు 268, మహిళలు 304, మొత్తం 572. (13) గోమారం వార్డులు 12, పురుషులు 1263, మహిళలు 1326, మొత్తం 2589. (14) గూడూరు వార్డులు 8, పురుషులు 499, మహిళలు 521, మొత్తం 1020. (15) గుండ్లపల్లి వార్డులు 8, పురుషులు 522, మహిళలు 580, మొత్తం 1102. (16) కొంతాన్ పల్లి వార్డులు 10, పురుషులు 672, మహిళలు 788, మొత్తం 1460. (17) కొత్తపేట వార్డులు 8, పురుషులు 420, మహిళలు 448, మొత్తం 868. (18) లచ్చిరెడ్డి గూడెం వార్డులు 8, పురుషులు 288, మహిళాలు 302, మొత్తం 590. (19) లింగోజిగూడ వార్డులు 8, పురుషులు 246, మహిళలు 247, మొత్తం 493. (20) మల్లుపల్లి తండా వార్డులు 4, పురుషులు 94, మహిళలు 108, మొత్తం 202. (21) మగ్దుంపూర్ వార్డులు 8, పురుషులు 299, మహిళలు 310, మొత్తం 609. (22) నవాబు పేట వార్డులు 10, పురుషులు 702, మహిళలు 740, మొత్తం 1442. (23) పాంబండ వార్డులు 8, పురుషులు 406, మహిళలు 445, మొత్తం 851. (24) పెద్దగొట్టిముక్క వార్డులు 10, పురుషులు 714, మహిళలు 802, మొత్తం 1516. (25) పిల్లుట్ల వార్డులు 10, పురుషులు 619, మహిళలు 684, మొత్తం 1303. (26) పోతులబోగూడ వార్డులు 8, పురుషులు 372, మహిళలు 388, మొత్తం 760. (27) రత్నాపూర్ వార్డులు 10, పురుషులు 606, మహిళలు 625, మొత్తం 1231. (28) రెడ్యా తండా వార్డులు 6, పురుషులు 186, మహిళలు 182, మొత్తం 368. (29) రూప్లాతండా వార్డులు 6, పురుషులు 156, మహిళలు 183, మొత్తం 339. (30) సీతారాం తండా వార్డులు 8, పురుషులు 223, మహిళలు 226, మొత్తం 449. (31) శబాష్ పల్లి వార్డులు 8, పురుషులు 337, మహిళలు 397, మొత్తం 734. (32) శివ్వంపేట వార్డులు 12, పురుషులు 1130, మహిళలు 1204, మొత్తం 2334. (33) సికింద్లాపూర్ వార్డులు 8, పురుషులు 313, మహిళలు 342, మొత్తం 655. (34) తాళ్ళపల్లి తండా వార్డులు 6, పురుషులు 189, మహిళలు 176, మొత్తం 365. (35) తిమ్మాపూర్ వార్డులు 8, పురుషులు 438, మహిళలు 431, మొత్తం 869. (36) టిక్యా దేవమ్మ గూడెం తండా వార్డులు 8, పురుషులు 255, మహిళలు 255, మొత్తం 510. (37) ఉసిరికపల్లి వార్డులు 8, పురుషులు 286, మహిళలు 295, మొత్తం 581 కాగా, అయితే మొత్తం 37 గ్రామ పంచాయితీలకు గాను 312 వార్డులు, ఇందులో 16, 563 మంది పురుష ఓటర్లు ఉండగా, 17, 634 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. అయితే మండల వ్యాప్తంగా మొత్తం 34, 197 మంది ఓటర్లు ఉన్నారని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ సోమవారం తెలిపారు.

# మంత్రి వాకిటి శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే ఘాటు విమర్శలు



**మక్తల్, నవంబర్ 24 (జనంసాక్షి)** మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీలను కించపరుస్తూ మాట్లాడతారా వాష్ రూమ్స్ అనే పదం పలకడానికి రాదా అంటూ ప్రశ్నించారు. వినాయకుడు, దుర్గామాత, బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువు పక్కన టాయిలెట్స్ కడతారా... ఆ టాయిలెట్స్ మురుగంత ఎక్కడికి వెళుతుంది. అవి తిన్న చేపలు ఏమవుతాయి. ఆ చేపలను మళ్లీ ఎవరు తినాలి అంటూ ఎదురు దాడికి దిగారు. సర్పంచ్ నుంచి మంత్రిదాకా వెలగబెట్టిన పదవుల్లో ఎంతవరకు మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి చేశారో చూయించండి అంటూ అల్టిమేట్ ఇచ్చారు. అభివృద్ధికి రమ్మన్న ఎక్కడికి రమ్మంటే అక్కడికి సై అంటే సై అన్నారు. చెరువు కట్టపై కూర్చుని మాట్లాడుదాం రా అంటూ సవాల్ విసిరారు. చెరువు కట్టపై జరుగుతున్న నిర్మాణాల కు ఎటువంటి శాఖల నుండి అనుమతులు లేవని తేల్చి చెప్పారు. రైతులకు మద్దతుగా సంఘీభావం తెలిపితే కేసులు నమోదు చేస్తారా ఇదేం అరాచకం అని ప్రశ్నించారు. మీరు రూలింగ్ లో లేనప్పుడు ధర్నాలు చేస్తే టిఆర్ఎస్ పార్టీ అలానే చేసిందా అని ప్రశ్నించారు. అనవసరంగా మాట్లాడితే మాట పడబోమని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు ఇబ్బందులేకుండా పరిపాలన సాగించాలి

**– శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జి. రాజ్ కుమార్**



**మల్దకల్ నవంబర్ 24 (జనంసాక్షి)** గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రజా పరిపాలన సాగించాలని శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జి.రాజకుమార్ పేర్కొన్నారు. సోమవారం మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామాన్నిసందర్శించి గ్రామ పరిపాలన పై వివిధ శాఖల అధికారులతో కలిసి సమస్యలను తెలుసుకున్నారు. తాగు నీటి సమస్యలు ఎలా ఉన్నాయి గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు మురుగు కాలువ నిర్మాణం అండర్ డ్రైనేజీ మొదలైన వివరాలను గురించి గ్రామపంచాయతీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఏఏ పంటలు సాగవుతున్నాయి పాడి పరిశ్రమ ఎలా ఉంది రైతులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అధికారులు కల్పిస్తున్నారా,కూరగాయల సాగును మండలంలో చేపడుతున్నారా..పామాయిల్ తోటలో సాగుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని,ఉద్యానవనపంటలకు పెద్ద ఎత్తున ప్రభుత్వం రైతులకు ప్రోత్సహిస్తున్నదని,రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ దారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అందుబాటులో ఉండాలని ఏఈఓ కిషోర్ కుమార్ ను సూచించారు. పశువులకు సరైన వైద్యము అందించడానికి అన్ని ఉప కేంద్రాలు పనిచేస్తున్నాయా అని అసిస్టెంట్ రాముని అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం,పల్లె దవఖాన పశువైద్య కేంద్రం వైకుంఠధామం మొదలైన వాటిని పరిశీలించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి శుభావతి,ఎంపీఓ జాకీర్ భాష,ఉపాధి సుదర్శన్, బీసన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 24(జనం సాక్షి)** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేశారు. వారి సమస్యలను విని అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం - స్వంత ఖర్చులతో బోరు మోటార్‌కు మరమ్మతులు



**చారకొండ,నవంబర్ 24,(జనంసాక్షి)** మండలంలోని కమల్ పూర్ పంచాయతీ పరిధిలో నూకల చింతవాడిక తండా లో సింగిల్ ఫేస్ బోరు మోటరు చెడిపోయింది. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు కేతావత్ రవికుమార్ తన సొంత ఖర్చులతో బోరు మోటర్ ను మరమ్మత్తులు చేసి, తాగునీటి సమస్య పరిష్కరించారు. అదేవిధంగా తండాలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు.తమ తాండ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన చెప్పారు.కార్యక్రమంలో తండవాసులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మల్దకల్ నవంబర్ 24 (జనంసాక్షి)** మండలంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో సోమవారం వైద్యాధికారిని స్వరూపరాణి ఆధ్వర్యంలో బాలురులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంప్ లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు సరఫరా చేశారు.ఎక్కువ సమస్యలు ఉన్నవారికి గవర్నమెంట్ హాస్పిటల్ గద్వాల్ కి రిఫర్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పాల్గొన్నారు.





## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**గద్వాల టౌన్ నవంబర్ 24 జనంసాక్షి**

గద్వాల మండలం అనంతపురం గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమం చేశారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం స్వయం సహాయక సంఘాలలో ఉన్న వారికి మాత్రమే కాకుండా రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం కృష్ణ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పాత రిజర్వేషన్ అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్‌కు వినతి**

**కృష్ణ, నవంబర్, 24 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలో 13 గ్రామ పంచాయతీలకు పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని, ఆయ గ్రామాల ప్రజలు సోమవారం కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు. గత 2019 సంవత్సరంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో కుల పద్ధతిన చూసుకుంటే మండలంలో జనరల్ సీట్లు ఆరు బీసీ కులం మునకు, ఐదు ఎస్సీ కులమునకు ,రెండుగా గ్రామ పంచాయతీలకు గాను రిజర్వేషన్ ఇవ్వడం జరిగినది అని పేర్కొన్నారు.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథంలో ఎస్సీ కేటగిరీలకు సంబంధించి ఒక స్థాన మనకు మాత్రమే రిజర్వేషన్ ఇవ్వడం జరిగినది కావున గతంలో మాదిరిగానే మా కృష్ణ మండలానికి రెండు గ్రామ పంచాయతీలకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పద్ధతిలో రిజర్వేషన్లు ప్రకటించాలని కోరారు.

## పైరవీలు లేకుండా పోలీసులను సంప్రదించాలి

**- ప్రజావాణిలో విజ్ఞప్తులు స్వీకరించిన ఎస్పి శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 24 (జనం సాక్షి):**

ప్రజలు పైరవీలకు తావివ్వకుండా పోలీసులను నేరుగా సంప్రదించాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య లను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్‌ఇన్స్‌పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని,ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ తెలిపారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**వెల్దండ నవంబర్ 24 (జనంసాక్షి) :**

వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలోని భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి హాజరై భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కు పదవులు లబిస్తున్నాని అన్నారు అంబేద్కర్ సేవలు ఒకసారిగా చూసుకుంటే అనేక వర్గాలకి ఆయన కృషి అందిందని అందుకే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కొన్ని వర్గాలకు పరిమితం కాకుండా అందరివాడుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల జక్కుల చిన్న జంగయ్య యాదవ్ పుల్లయ్య ఎర్ర శ్రీను ముదిగొండ రమేష్ కొప్పు రాణి మహమ్మద్ అలీ ఎండి రషీద్ గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశ మల్ల కృష్ణ గుండాల అంబేద్కర్ సంగం నాయకులు కృష్ణ లింగం యాదగిరి రామకృష్ణ రామస్వామి వెల్దండ మండల అంబేద్కర్ యూత్ అధ్యక్షులు అనిల్ కుమార్ దాసరి శివ ప్రసాద్ లక్ష్మణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రాజగోపురం పుట్టింగ్ పనుల ప్రారంభం**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**జిన్నారం నవంబర్ 24 (జనం సాక్షి )**

గుమ్మడిదల మున్సిపాలిటీలోని రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని.. 12 కోట్ల రూపాయలతో 150 అడుగుల రాజగోపురం నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.



సోమవారం ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న రాజగోపురం పుట్టింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం వేలాది మంది దర్శించుకునే బొంతపల్లి వీరభద్రస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు, దాతల సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద రాజగోపురాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, పాలక మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, షేక్ హుస్సేన్, సీనియర్ నాగేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూలో బహుమతులు సాధించిన కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు

**మద్దూరు నవంబర్ 24 (జనం సాక్షి)**

ఓపెన్ నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2025లో భాగంగా ఈగల్ కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రంగారెడ్డి జిల్లా కొత్తూరులో నిర్వహించిన ( కథ) పోటీల్లో స్థానిక కృష్ణవేణి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం మద్దూర్ విద్యార్థిని బి .ఉషారాణి మొదటి బహుమతి సాధించింది. అలాగే వివిధ విభాగాలలో బి .రాజేశ్వరి, లాస్యలు ద్వితీయ బహుమతులు సాధించారని పాఠశాల కరాటే మాస్టర్ తాయప్ప తెలియజేశారు. బహుమతులు



సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సి .శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, స్వరూప, హనుమంతు, సంజీవ్, శేఖర్, రజిత, శ్వేత మొదలైన వారు అభినందించారు.

## గ్రామీణ ప్రజలకు ఇబ్బందులేకుండా పరిపాలన సాగించాలి

**శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జి. రాజ్ కుమార్**

**మల్దకల్ నవంబర్ 24 (జనంసాక్షి)**

గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రజా పరిపాలన సాగించాలని శిక్షణ డిప్యూటీ కలెక్టర్ జి.రాజకుమార్ పేర్కొన్నారు.సోమవారం మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామాన్నిసందర్శించి గ్రామ పరిపాలన పై వివిధ శాఖల అధికారులతో కలిసి సమస్యలను తెలుసుకున్నారు.తాగు నీటి సమస్యలు ఎలా ఉన్నాయి గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు మురుగు కాలువ నిర్మాణం అండర్ డ్రైనేజీ మొదలైన వివరాలను గురించి గ్రామపంచాయతీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఏఏ పంటలు సాగవుతున్నాయి పాడి పరిశ్రమ ఎలా ఉంది రైతులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అధికారులు కల్పిస్తున్నారా,కూరగాయల సాగును మండలంలో చేపడుతున్నారా..పామాయిల్ తోటలో సాగుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని,ఉద్యానవనపంటలకు పెద్ద ఎత్తున ప్రభుత్వం రైతులకు ప్రోత్సహిస్తున్నదని,రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ దారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అందుబాటులో ఉండాలని ఏఈఓ కిషోర్ కుమార్ ను సూచించారు. పశువులకు సరైన వైద్యము అందించడానికి అన్ని ఉప కేంద్రాలు పనిచేస్తున్నాయా అని అసిస్టెంట్ రాముని అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం,పల్లె దవఖాన పశువైద్య కేంద్రం వైకుంఠధామం మొదలైన వాటిని పరిశీలించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి శుభావతి,ఎంపీఓ జాకీర్ భాష,ఉపాధి సుధాకర్,బీసన్న తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను నమ్మించి దగా చేసిన ప్రభుత్వం

**– బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్**



**జడ్చర్ల, నవంబర్ 24 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం బీసీ లను నమ్మించి దగా చేసిందని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు.


సోమవారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం జీవో 46 తో బీసీల గొంతు నొక్కిందని, 2011 జనాభా ప్రకారం ఎస్సీలకు 15 శాతం, ఎస్టిలకు 10 శాతం రిజర్వేషన్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం, 2024లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ఆధారంగా రాష్ట్రంలో బీసీల జనాభాను 56 శాతానికి పైగా చూయించి బీసీలకు కేవలం 23 శాతం రిజర్వేషన్లను కేటాయించడం వెనుక బీసీలను రాజకీయంగా అణిచివేసే కుట్ర దాగుందని, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్లే కేంద్ర ప్రభుత్వంపై పోరాడలేదని, మెజార్టీ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించకపోవడం సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమన్నారు.

జరగబోయే మంత్రివర్గ సమావేశంలో పిసిసి ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలను అడ్డుకోవాలని, రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల బీసీ ప్రజా ప్రతినిధులతో చర్చించి అసెంబ్లీ ఆవరణలో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటే రాష్ట్ర ప్రభుత్వ దిగివస్తుందని అన్నారు. ప్రభుత్వం మొండి పట్టుదలతో ఎన్నికలకు వెళితే బీసీ శ్రేణులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు నర్సింలు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విజయకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, మండల కార్యదర్శి రఘు, పట్టణ అధ్యక్షులు శివరాములు, నియోజకవర్గ కార్యదర్శి రామస్వామి, చారి, జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు

**- విజిలెన్స్ దర్యాప్తు కోరిన కిసాన్ సాంగ్ నాయకుడు**

**హుస్నాబాద్ నవంబర్ 24 (జనంసాక్షి):**
హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ మరియు శాఖా పరమైన దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి సోమవారం రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.వారు ఇచ్చిన పర్మిషన్లలో అవకతవకలు జరిగాయని, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, సెట్‌బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న భవనాలు, బహుళ అంతస్తుల కట్టడాలు, నిబంధనలను పట్టించుకోని రియల్ ఎస్టేట్ వ్యాపారుల చర్యలపై ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడంతో పాటు, లక్షల రూపాయలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారిపై విజిలెన్స్ మరియు శాఖా పరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వడానికి ముందు భూమి ప్రభుత్వదా, వ్యక్తిగతదా అన్న విషయాన్ని పరిశీలించకుండా, డబ్బులు తీసుకొని ప్రభుత్వ భూములపైనా పాత పర్మిషన్ల పేరుతో కొత్త పర్మిషన్లు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా ఉండుతూ నాలాలు, లేఅవుట్లు లేని ప్రదేశాల్లో కూడా వారి వద్ద నుండి భారీ మొత్తంలో లంచాలు తీసుకొని పర్మిషన్లు ఇస్తున్నారని, ఫిర్యాదులను పట్టించుకోవడం లేదని తెలిపారు.అదనంగా, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూముల్లో రోడ్లకు పెట్టిన గుర్తులను తొలగించడం, అక్రమంగా నిర్మించిన ఇళ్లకు నిబంధనలు లేకుండా విద్యుత్ పర్మిషన్లు మంజూరు చేయడం, నెట్‌బ్యాక్ లేకుండా నిర్మించిన ఇళ్లకు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అవినీతి కారణంగా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం పూర్తిగా అవినీతిమయంగా మారిందని అన్నారు.ఈ అన్ని అంశాలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. విచారణ చేపట్టకపోతే ప్రజా సమాచార చట్టం ద్వారా తదుపరి ప్రజావాజ్యం ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు.



Prajavani Acknowledgement Receipt

Name:K.Venugopal Reddy
Mobile No. : 9494993480
Address:Husnabad,Husnabad,Husnabad
Village:HUSNABAD
Mandal:HUSNABAD
Grievance Subject:Requests

Your Grievance is Registered vide Registration no.HSBDNP/E/2025/00015 On24-11-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to MUNICIPAL COMMISSIONER HUSNABAD

2025/11/24 13:30

# ఐ బొమ్మ రవి తెలంగాణ రాబిన్ హుడ్ హీరో

**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**జడ్చర్ల, నవంబర్ 24 (జనంసాక్షి):** ఐ బొమ్మ రవి తెలంగాణ రాబిన్ హుడ్ హీరో అని ప్రజలు అనుకుంటున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ రూ. 1,000 కోట్లు పెట్టి సినిమా తీసి టికెట్ ధరల భారాన్ని తమపై ఎందుకు రుద్దుతున్నారనే అసహనంలో ప్రజలు ఉన్నారని, ఐ బొమ్మ రవి తమకు ఉచితంగా సినిమాలు చూపిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారని, వేలకోట్లతో సినిమాలు తీస్తే బాగుపడేది నిర్మాత, డైరెక్టర్, హీరోలు అని, హీరోయిన్లకు కూడా సరైన రెమ్యూనరేషన్లు ఇవ్వడం లేదని, అక్కడ పనిచేసే కార్మికులకు సరైన వేతనం ఇవ్వడం లేదని, వేల కోట్లు దోచుకునేది ఆ ముగ్గురేనని ప్రజలు అంటున్నారని, ఈ ముగ్గురి కోసం వేల కోట్లు పెట్టి సినిమా తీసి వేల రూపాయల టికెట్ల భారం ప్రజలపై మోపుతున్నారని ప్రజలు వాపోతున్నారని, వేల కోట్లు పెట్టి సినిమాలు తీసి మాపై భారం వేయడం కంటే 100, 50 కోట్లు పెట్టి తీయొచ్చు కదా అని ప్రజలు అంటున్నారని, ఈ ముగ్గురి కోసం వేల కోట్లు పెట్టి సినిమా తీయడం తప్పని కొంత మంది ప్రజలు అంటున్నారని, కొంత మంది ప్రజలు ఆయన తప్పు చేశాడు శిక్షించాలని అంటున్నారని, ఈ రెండు కాంబినేషన్ లో ఉన్నాయని, ఎక్కువ మంది ప్రజలు ఏమంటున్నారంటే ఐ బొమ్మ రవి తక్కువ రేట్ లో ఉచితంగా సినిమా చూపించారని ఆయన హీరో అంటున్నారని, ఏదైనా కానీ న్యాయస్థానం



ఉన్నది, ఆ తీర్పు ఏదైనా కానీ కట్టు బడి ఉండాలన్నారు.



## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**వెల్దండ నవంబర్ 24 (జనంసాక్షి):**
వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి, పోచమ్మ గడ్డ తండా గ్రామాలలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోచమ్మ గడ్డ తండా మాజీ సర్పంచ్ పంతుల నాయక్, చెదురుపల్లి గ్రామ సీనియర్ నాయకులు కొమ్ము అంజయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తూ, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా చేయాలని దృఢ నిశ్చయంతో, ఆడపడుచులకు చీర, సారే కానుకగా అందించడం కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వ సాంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంజయ్య, నరసింహ, కొమ్ము అంజయ్య, పోచమ్మ గడ్డ తండా మాజీ సర్పంచ్ పంతుల నాయక్, సీసీ గెలువమ్మ, మహిపాల్, జయరాం నాయక్, లక్ష్మణ్ నాయక్, గోప్యా నాయక్, శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ గౌడ్



**వెల్దండ నవంబర్ 24 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన మట్ట చంద్రశేఖర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపి, జీవి వల్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ లచ్చిరెడ్డి, హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ, గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గరిక ఉపేందర్ రావు , గ్రామ పాలన ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మల్దకల్ నవంబర్ 24 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం,డియం హెచ్ ఒ జోగుళాంబ గద్వాల జిల్లా ఆదేశానుసారం మండల విద్యాధికారి జి సురేష్ ఆధ్వర్యంలో దాదాపు 400 మంది పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 34 మంది విద్యార్థులను మిగిలిన వైద్య పరీక్షలకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కాంత్, ఫార్మసిస్ట్ పరుశురాం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఆలయ నిర్మాణానికి విరాళాలు

**మునిపల్లి, నవంబర్ 24( జనం సాక్షి):** సదాశివపేట పట్టణంలోని హనుమాన్ నగర్ లో పునః నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం, గజ స్థంభం ఏర్పాటుకు మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది మంతూర్ శశి కుమార్ 51.116/- రూపాయలు విరాళాలు అందించారు. ఈ సందర్భంగా శశి కుమారను ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు హైద్లా పూర్ విట్టల్ , ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## కుంట కట్టను కట్టను తొలగించిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు





**తూప్రాన్ నవంబర్ 24(జనం సాక్షి):** అవుసుల కుంటపై కబ్జాదారుల కన్ను వార్తపై తూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి స్పందించి స్థలాన్ని పరిశీలించారు సర్వేయర్ ఆర్ఐ ఇరిగేషన్ డిఈ ఏఈ అధికారులతో అవుసుల కుంట స్థలాన్ని పరిశీలించారు. కట్టను తొలగించిన వారిపై ఏ ఈ అనురాధ తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కుంటకట్ట తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శివానందం విచారణ చేసి కుంట కట్టను తొలగించిన వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పారు. హౌసుల కుంటను పరిశీలించిన తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుంట కట్టను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కుంట కట్టను తొలగించిన విషయంలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఉన్నట్లు తెలిసింది.నాయకులపై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సింది.

## మత్తు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**అమీన్పూర్, నవంబర్ 24 (జనం సాక్షి)**

మత్తు రహిత సమాజ నిర్మాణానికి అధికారులు కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి లతో కలిసి అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డి పేటలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రోజురోజుకి యువత డ్రగ్స్, గంజాయి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా బాధ్యతగా పనిచేసే మత్తు రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఖిల్లాలో ఘనంగా ఇందిరమ్మ చీరాల పంపిణీ

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు తుడి మేఘ రెడ్డి**

**ఖిల్లా ఘనపురం, నవంబర్, 25 (జనం సాక్షి):**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కల్యాణమండపంలో సోమవారం ఐ కేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని మిమి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. సింగల్ విండో అధ్యక్షులు మురళీధరరెడ్డి, ఉపాధ్యక్షులు క్యామా రాజు, తశీల్దర్ సుగుణ, ఎం. పి. డి. ఓ. విజయ సింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, మాజీ ఎం. పి. పి. క్యామా వెంకటయ్య, విజయ్ కుమార్, జిల్లా



వికలాంగుల అధ్యక్షులు గంజాయి రమేష్, ఐ కె పి మండల ఏ. పి ఎం.నాగరాజు, మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్రావు, సతీష్, ఆగరం ప్రకాష్,నవీన్, రవి నాయక్, లచ్చి రెడ్డి, మాజీ ఎం.పి.టి.సి. విజయ లక్ష్మి, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలిన బాధితులకు సాయం

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 24 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన శెట్టె అయ్యల్లం కుటుంబం గ్యాస్ సిలిండర్ పేలి తీవ్ర గాయలై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ కుటుంబం దిక్కుతోచని ప్రాణాపాయ స్థితిలో గాంధీ ఆసుపత్రిలో బిక్కుబిక్కుమంటూ చికిత్స పొందుతుండడంతో ఈ విషయాన్ని మద్దూరు మండలం మర్మాముల గ్రామానికిచెందిన పెద్దవుట్ల సాయికుమార్ రెడ్డి (ఎస్ కేఆర్) వాట్స్ యాప్ సోషల్ మీడియా ద్వారా ఫోన్ పే కు వచ్చిన డబ్బులను సోమవారం గాంధీ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి సేకరించిన రూ. 14,174 వేలను అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**- కొడిపల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి**

**కొడిపల్లి నవంబర్ 24, (జనంసాక్షి)**

మెదక్ జిల్లా కొడిపల్లి మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, సహకారంతో కొడిపల్లి కి చెందిన నల్లవల్లి భవ్య శ్రీ 27000, మ్యదరి దుర్గయ్యకు 15000,రూపాయలు చెక్కును సీడీసీ మాజీ చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, యువ నాయకులు పోల నవీన్ కొడిపల్లి యూత్ అధ్యక్షులు సందీప్ కుమార్, సంగప్ప, పంపిణీ చేశారు.





## పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్

**- ఫుడ్ కమిషన్ చైర్మన్ - గోలి శ్రీనివాస్ రెడ్డి**

**వెల్దండ నవంబర్ 24 (జనంసాక్షి) :**

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేదలకు అందిస్తున్న సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటి దని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం పరిధిలోని అంకమోని కుంట గ్రామ సీనియర్ నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సంజయ్ రెడ్డి కి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 37,500 రూపాయల చెక్కును సోమవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కలకొండ మాజీ సర్పం చ్ పవన్ కుమార్, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుభాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**అల్లాదుర్గం నవంబర్ 24 (జనంసాక్షి)**

మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం అల్లాదుర్గం మండలంలోని ఐబి చౌరస్తాలో అందోల్ నియోజకవర్గంలోని రేగోడు, టేక్మాల్‌తో పాటు అల్లా దుర్గం మండలాలకు సంబంధించి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 500 కోట్ల రుణాలు బ్యాంకు లీకేజీ ద్వారా రుణాలు అందించడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, 13 కోట్ల రూపాయలు 1,26,000 వేల కుటుంబాలకు అందించామన్నారు. ఇందిరా మహిళ శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం పండుగల ఊరూర నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు




గౌరవం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని గుర్తు చేశారు. జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమాదేవి, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, అల్లాదుర్గం, రేగుడ్, టేక్మాల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు శేషారెడ్డి, దిగంబర్ రావు,నిమ్మ రమేష్ పాల్గొన్నారు.

## రైతు కూలీ సంఘం,దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

**చిన్న శంకరం పేట నవంబర్ 24 (జనం సాక్షి)**



చేగుంట మెదక్ ప్రధాన రహదారిపై రోడ్ ఎక్కిన రైతు కూలీ సంఘం,దళిత ప్రజాసంఘాల నాయకులు ప్రజా స్వామిక నేతలను లొంగిపోతే ఆహ్వానిస్తాం లేకుంటే ప్రాణాలు తీస్తామని బహిరంగ ప్రకటనను రాజ్యాంగ వ్యతిరేకమని కేంద్ర హోం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం మానవ హననం తలలు తీస్తామంటూ ఆదివాసులపై ఆధిపత్యం దాడులు చేస్తామని చేసిన బహిరంగ ప్రకటన రాజ్యాంగ విరుద్ధమని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు మతం పేరుతో కులం పేరుతో అనేక చోట్ల దాడులు దౌర్జన్యాలు భారత రాజ్యాంగం పట్ల వివక్ష చూపిస్తున్నట్టు కనబడుతోంది తన వాక్యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి లేదంటే పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల స్వామి పిడిఎస్‌యు విభాగం అధ్యక్షులు మహేష్ బి.ఎస్.పి చేగుంట మండల అధ్యక్షులు భానుచందర్ దళిత ప్రజాసంఘాల నాయకులు ఉషానగల మురళి పోచయ్య లాలు తదితరులు పాల్గొన్నారు.

# నిరంజన్ రెడ్డి అవినీతి ఆరోపణ వల్లే ఓడిపోయారు

## సంక్షేమ పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తింది

## నిరంజన్ రెడ్డి అరాచకాలను కేసీఆర్ కు హరీష్ రావు తెలియనివ్వటం లేదా..?









**వనపర్తి బ్యూరో, నవంబరు 24 (జనంసాక్షి)**
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతిని ఆరోపణ వల్లే ఓడిపోయారని, ప్రజాసంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆది, సోమవారం నాడు ఆమె వనపర్తి జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.వనపర్తిలో నిరంజన్ రెడ్డి ఘోరాతి, ఘోరంగా అరాచకాలకు పాల్పడ్డారని,చిన్న పిల్లాడిని అడిగిన ఆయన దారుణాలను చెబుతున్నారని, ఇలాంటి వారి వల్ల జిల్లాలో బీఆర్ఎస్ బతికి బట్ట కట్టడం కష్టం అని అన్నారు. బీసీ యువకులపై కేసులు పెట్టించి వారిని రక్తాలు వచ్చేట్టు కొట్టించాడని, ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వకుండా నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు పెట్టుకున్నాడని ఆమె ప్రశ్నించారు.కృష్ణా నది కబ్జా చేసి ఫామ్ హౌజ్ కట్టుకుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ఆమె అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హరీష్ రావు మనిషి అని సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవటం లేదా అన్నారు. నిరంజన్ రెడ్డి చేసిన అరాచకాలను కెసిఆర్ కు హరీష్ రావు తెలియనివ్వడం లేదా అని అన్నారు. అందుకే మీడియా ద్వారా పెద్దసార్ కు ఆయన ఘోరాలను తెలియజేస్తున్నానని తెలిపారు. తనపై పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తే నిరంజన్ రెడ్డి పుచ్చ లేసి పోతుందని హెచ్చరించారు. తండ్రి వయసు వారని ఇప్పటికీ గౌరవిస్తున్నానని తెలిపారు. వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి కారణంగా బీఆర్ఎస్ కోలుకోని విధంగా దెబ్బతింటోందని చెప్పారు. ఆయన బీసీలపై అరాచకం సృష్టించారని. బీసీలపై కేసులు పెట్టి రక్తాలు వచ్చేలా కొట్టించాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిరంజన్ రెడ్డి మూడు, మూడు ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని తన కష్టార్జితంతో కట్టుకుంటే సరే కానీ వీటిలో అసైన్డ్ భూములు ఉన్నాయని కృష్ణా నది కాల్వనే ఆ భూముల్లో ఉందని చెబుతున్నారని తెలిపారు. అంతకుముందు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సందర్శించి అక్కడ విద్యార్థులతో ఉపాధ్యాయులతో మాట్లాడారు. కళాశాలకు సరిపడా అధ్యాపకుల సిబ్బంది లేరని విద్యార్థులకు కూడా సరైన వసతులు లేక పాలిటెక్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి కళాశాల మరమ్మతులు చేయించాలని కోరారు. దేశవ్యాప్తంగా చేనేత కార్మికులు దుర్భర జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. చేనేత కార్మికులను గుర్తించి వారికి ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకు రుణాలు అందించి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. పెబ్బేరు సంత భూమిని కూడా వదలకుండా కబ్జా చేయాలని చూసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి భూ దాహానికి అంతు లేదా అని ఆమె విమర్శించారు. ఇలాంటి వ్యక్తులను ఏ పార్టీ కూడా సపోర్ట్ చేయకూడదని కోరారు. వనపర్తి జిల్లా ప్రజలు ఆత్మగౌరవానికి ప్రతికా అని అలాంటి జిల్లాలో చాలా సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కానాయిపల్లి దగ్గర శంకర సముద్రం ప్రాజెక్టును పూర్తి చేసి మరో 40 వేల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని అదే ప్రాంతానికి చెందిన నాయకుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి అవినీతి మరక లేనివారు ఆయన కేసీఆర్ కు విషయాన్ని తెలియజేసి ప్రజలకు న్యాయం చేయాల్సి ఉండే ఇప్పటికైనా ఈ అంశం పై ప్రజల తరఫున ముందుండి పోరాడాలని ఆమె కోరారు. ఆదివారం నాడు మాత శిశు సంరక్షణ కేంద్రంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లు కెపాసిటీ మించి పని చేస్తున్నారని వెంటనే తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రి కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే కార్మికులను పర్మినెంట్ చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వనపర్తి జిల్లాలో నాలుగున్నర లక్షల టన్నుల ధాన్యం పండుతుందని అంచనా వేశారు. కానీ మూడున్నర లక్షల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకోసం 1000కి పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి కానీ కేవలం జిల్లాలో 330 వరి కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారని టార్గెట్ 10% కూడా కొనుగోలు చేయలేదని తెలిపారు. రైతులకు బోనస్ ఎగ్గొట్టేందుకే కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్లను కూడా రద్దు చేసారని నిజామాబాద్ లో కూడా ఇదే విధంగా ప్రభుత్వం ప్లాట్ల రద్దు చేసిందని తెలిపారు. జర్నలిస్టులతో పెట్టుకున్న వారు బాగుపడినట్లు చరిత్రలో లేదని ఆమె గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మహిళలకు ఇచ్చే చీరలకు ఇందిరామ్మ పేరు పెట్టడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను మభ్యపెడుతూ



## సమైక్యతా స్ఫూర్తి సర్దార్ పటేల్ : ఎంపి,కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 24 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన 4 కే రన్ జాతి సమైక్యతను చాటింది.ఈ ర్యాలీలో వందలాది మంది విద్యా ర్థులు, యువకులు, నాయకులు, అధికారులు జాతీయ జెండా చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పట్టణంలోని బారంబావి దగ్గర ఉదయం పాలమూరు ఎంపి డి కే అరుణ,జిల్లా కలెక్టర్ పట్నాయక్ పూజ కార్యక్రమాలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ సుభాష్ రోడ్, సెంటర్ చౌక్,మెయిన్ రోడ్,సావర్కర్ చౌరస్తా, సత్య నారా యణ చౌరస్తా గుండా మిని స్టేడియం గ్రౌండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఎంపి,కలెక్టర్ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ సమైక్యతకు స్ఫూర్తి అని దేశాన్ని ఒక్కటి చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు.ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్,డిఎస్పీ లింగయ్య,జిల్లా విద్యా అధికారి గోవింద రాజులు, బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండు రెడ్డి,కొండయ్య,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, బాలరాం రెడ్డి, జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత కోసం చెట్ల తొలగింపు చర్యలు



**హుస్నాబాద్, నవంబర్ 24 , జనం సాక్షి:** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు మీదకి వచ్చిన చెట్లను తొలగించే చర్యలు చేపట్టినట్టు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం, మండలంలోని పోతారం(ఎస్)%-%మీర్జాపూర్ రోడ్డులో రహదారి మార్గానికి అడ్డంగా, ప్రమాదకరంగా పెరిగిన చెట్లను ట్రాక్టర్ మరియు పోలీసు సిబ్బంది సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు పక్కన పెరిగిన చెట్లు గుబురుగా ఉండడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోగా, తరచూ ప్రమాదాలు జరుగుతున్నా యని తెలిపారు. ఇటువంటి ప్రమాదాలు తీవ్రమైతే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందన్నారు. వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదని, అలాగే ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్, కానిస్టేబుల్ సంపత్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

ప్రజాపాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆడబిడ్డలకు చీర పెట్టి గౌరవించాలని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడ బిడ్డలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, తెల్ల రేషన్ కార్డ్ ఉండి 18 ఏళ్లు పూర్తి అయిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి మహిళ సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని తెలిపారు. అంతేకాక ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించిందని గుర్తుకు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోతే, మన ప్రజా ప్రభుత్వం అట్టి అప్పులకు 6000 వేల కోట్ల మిత్తి కట్టుకుంటూ, ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తుందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, చిన్న చింతకుంట మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని, దమగ్నాపూర్ 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 45 కోట్లతో పల్లమరి వద్ద ఏటిసి కాలేజ్ నిర్మించుకోబోతున్నామని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రూ.35 కోట్లతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి, రూ.110 కోట్లతో కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, త్వరలో పనులు పూర్తవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను ప్రపంచంతోనే పోటీ పడేలా కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని, మహిళలు సంతోషంగా ఉంటే వారి కుటుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని భావించి ముందుకు వెళ్తున్న మా ప్రభుత్వంపై మీ అండదండలు, ప్రేమ, ఆశీస్సులు ఉండాలని కోరారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళల పై భరోసా,నమ్మకంతో ప్రభుత్వం మహిళల ను భాగస్వాములు చేస్తూ చేపట్టడం జరుగుతుందని అన్నారు. బ్యాంక్ లింకేజీ,స్త్రీ నిధి, జీవనోపాదుల కార్యక్రమం లతో పాటు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల మౌలిక వసతులు కల్పన రిపేర్ పనులు చేపట్టినట్లు తెలిపారు. మహిళలకు ఇంకా అవకాశాలు కల్పించేందుకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు, మినీ గోదాంలు తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళల గౌరవం పెంచేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు,18 సం.లు నిండిన ప్రతి చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు పొదుపు సంఘాలను బాగా నిర్వహించి గ్రామం,మండలం, జిల్లాకు పేరు తేవాలని కోరారు. తదనంతరం యాసంగి సబ్సిడీ విత్తనాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఏరియా ఆసుపత్రికి రూ.1 కోటి విలువైన ఆధునిక వైద్య పరికరాల అందజేత

**హుస్నాబాద్ నవంబర్ 24 జనం సాక్షి:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, దాదాపు రూ.1 కోటి విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను ఈరోజు ఆసుపత్రి అధికారి కార్యాలయంలో అందించి ప్రారంభించారు. ఈ పరికరాలు NMDC సంస్థ అందించిన CSR నిధులతో కొనుగోలు చేయడం జరిగింది.ఆసుపత్రికి అందించిన మొత్తం 15 రకాల ఆధునిక పరికరాలలో ఈసీజీ మిషన్లు, అల్ట్రాసౌండ్ మిషన్, ఈఎన్టీ సర్జికల్ మైక్రోస్కోప్, మల్టిపుల్ మానిటర్, మార్చురీ కేబినెట్ తదితర పరికరాలు ఉన్నాయి. ఈ పరికరాలు ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదం చేయనున్నాయి. పరికరాల ప్రారంభోత్సవం అనంతరం ఆసుపత్రిని పరిశీలించిన అధికారులు, అక్కడి వైద్య సేవల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుక్క కాటుకు సంబంధించిన ఔషధాలు కూడా అందుబాటులో లేకపోవడం విచారకరమని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పేద?మధ్యతరగతి ప్రజలను "టెస్టులు లేవు", "సూది మందు లేదు" అంటూ ప్రైవేట్ ఆసుపత్రులకు పంపే పరిస్థితులు మళ్లీ ఏర్పడకూడదని వైద్య సిబ్బందికి సూచించారు.వైద్య సేవల మెరుగుదల కోసం కావాల్సిన పరికరాలు, సాయం అందించేందుకు తామంతట తాము ముందుకు వస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో అధికారులు, నాయకులు, హుస్నాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్, రాంగోపాల్ రెడ్డి, వేణుగోపాలరావు, వేణుగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ మండల బిజెపి అధ్యక్షులు సంపత్ నాయక్, అక్కన్నపేట మండల బిజెపి అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# చెరకు లారీ, వాహన చోదకుడికి తప్పిన ప్రమాదం

**కిలో మీటర్ కు పైగా పదుల సంఖ్యలో నిలిచిన వాహనాల రాకపోకలు**

**న్యాల్ కల్, నవంబర్ 24, (జనం సాక్షి):** ఓ చెరుకు లారీ, వాహన చోదకుడికి పెను ప్రమాదం తప్పగా.. దాదాపు కిలో మీటర్ కు పైగా పదుల సంఖ్యలో వాహనాల రాకపోకలు నిలిచిపోయిన సంఘటన అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డుపై చోటు చేసుకుంది. సంఘటనస్థలిలో వాహన చోదకులు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు, న్యాల్ కల్ మండలం, రుక్మాపూర్ గ్రామ శివారు వద్ద అత్యంత ప్రమాదకంగా మారిన ఓ గోతిలో చెరకు పంటను కర్మాగారానికి తరలిస్తుండగా ఓ భారీలారీ గోతిలో చిక్కుకుంది. ముందుకు, వెనక్కి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఎదురెదురుగా వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దాదాపు గంటకు పైగా పదుల సంఖ్యలో చెరుకు లారీలు, ఇతర వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి. దాదాపు కిలో మీటర్‌కు పైగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాల రాకపోకల విషయాన్ని తెలుసుకున్న స్థానిక హద్దునూర్ పోలీసులు త్వరితగతిన ఘటనా స్థలికి చేరుకొని నిలిచిపోయిన వాహనాలను తరలించారు. ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. మండలంలోని హద్దునూరు నుండి ముంగి ఆశ్రమం వరకు రోడ్డుపై పదుల సంఖ్యలో అత్యంత ప్రమాదకర గోతులు ఏర్పడడంతో తరచుగా భారీ, అతి భారీ, ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదకరంగా మారిన గుంతలను కనీసం మరమ్మత్తులు చేపట్ట లేకపోవడంతో వాహన చోదకులు ప్రయాణికులు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం పై మండిపడుతున్నారు.



# పట్టపగలే దొంగతనం..

**వృద్ధురాలి మెడలోంచి పుస్తెల తాడు ఎత్తుకెళ్లిన దొంగ**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 24 :** ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని గుర్తు తెలిసిన వ్యక్తులుగా పిలిచి మెడలో నుంచి మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును (చైన్) ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన ఘటన లాక్కెళ్లి పోయిన సంఘటన చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని కొత్త కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సొంటె నర్సమ్మ (57) ఇంట్లో ఒంటరిగా ఉందని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి హెల్మెట్ ధరించి అమ్మా అంటూ తెలిసిన వారిలా పిలుతుంటే ఎవరో తెల్సిన వ్యక్తే అని నమ్మి నర్సమ్మ దగ్గరికి వచ్చి మాట్లాడే సమయంలో మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును లాక్కెళ్లి బైక్ పై పరారైనట్లు తెలిపారు. నర్సమ్మ అరుపులు విన్న చుట్టుపక్కల వచ్చి విషయం తెలుసుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు



ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. దొంగతనం అనంతరం గుర్తు తెలియని వ్యక్తి మద్దూరు మండలం వైపు వెళ్లినట్టు స్థానికులు సీసీ కెమెరాల సహాయంతో తెలుస్తుంది.



# గౌరవెల్లి ప్రాజెక్టు సహా తెలంగాణకు పర్యావరణ అనుమతులు త్వరగా ఇవ్వాలి: మంత్రి పొన్నం

**నవంబర్ 23, జనం సాక్షి:** తెలంగాణలో గౌరవెల్లి సహా వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు త్వరితగతిన పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శి తన్మయికుమార్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సెక్రెటరీ కోఆర్డినేషన్ డా. గౌరవ్ ఉప్పల్‌తో కలిసి ఢిల్లీలో తన్మయికుమార్‌ను కలిసి, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు మరియు వాటికి అనుసంధానంగా అవసరమైన అనుమతులపై మంత్రి సమగ్రంగా చర్చించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం మే 2025లో ఇచ్చిన 'వనశక్తి' తీర్పు ఇటీవల వెనక్కి తీసుకున్న నేపథ్యంలో, దీనిపై న్యాయ సలహా తీసుకుని అనుమతుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని తన్మయికుమార్ హామీ ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వడం ద్వారా ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు చేరుకునే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయనే విషయాన్ని కూడా మంత్రి కార్యదర్శికి వివరించారు. కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ విదేశాల్లో ఉండటంతో, ప్రాజెక్టుల అనుమతుల విషయం పై తన్మయికుమార్‌ను ప్రత్యేకంగా కలిసి మాట్లాడినట్లు మంత్రి తెలిపారు.

# ఎకరాకు 12 క్వింటాల పత్తి కొనుగోలు

**పత్తి కొనుగోళ్లపై సీసీఐ సడలింపు**
**రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలి**
**మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**

**సంగారెడ్డి, నవంబర్ 24 (జనం సాక్షి)**



పత్తి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో గతంలో ఉన్న ఎకరానికి 7 క్వింటాళ్ల కొనుగోలును సడలించినట్లు రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మునిపల్లి లో ఆయన మాట్లాడుతూ... పత్తి రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న ప్రభుత్వం సీసీఐ -పత్తి కొనుగోల పై సడలింపు ఇచ్చినట్లు తెలిపారు. ఇంతకుముందు ఉన్న ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితిని ఎత్తివేసి ఎకరానికి12 క్వింటాళ్ల చొప్పున సీసీఐ కొనుగోలు చేస్తుందని తెలిపారు. రాయి కోడ్, మునిపల్లి మండల రైతులు వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లి పట్ట పాసుబుక్ , ఆధార్ కార్డు,తీసుకొని ముందుగా నమో దు చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశం చదివినగం చేసుకోవాలని సుధాకర్ రెడ్డి తెలిపారు.

# నేడు స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

**జిల్లాలోని 15926 స్వయం సహాయక సంఘాల రుణాలు**
**రూ.16.78 కోట్ల వడ్డీ లేని రుణాలు**
**విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**
**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 24(జనం సాక్షి)**

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు మంగళవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వడ్డీ లేని రుణాలు అందించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు , ఎం ఎల్ సి, ప్రజాప్రతినిధుల సమక్షంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏకకాలంలో వడ్డీ లేని రుణాలు పండగ వాతావరణం లో పంపిణీ జరిగేలా విస్తృత ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, పిడిఆర్‌డిఏ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో వడ్డీ లేని రుణాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. రుణాల పంపిణీ కార్యక్రమాలను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని వారికి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలోని 15926 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.16.78 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను



మంగళవారం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ ప్రభుత్వ అభిమతానికి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా పండగ వాతావరణం లో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమంలో మండల గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా వేలాదిమంది మహిళలకు ఆర్థిక భారం తగ్గి మరింత ఆత్మవిశ్వాసంతో ఆర్థిక అభివృద్ధి సాధనకు మార్గం సుగమం అవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

**హెల్మెట్, సెట్ బెల్ట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయండి**
**హెల్మెట్ తలకు మాత్రమే కాదు కుటుంబానికే రక్షణ**
**హెల్మెట్ ధరించని 10-మంది పోలీసులకు ఫైన్**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**







**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్-24 (జనం సాక్షి)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, సిబ్బందితో కలిసి హెల్మెట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా విధులకు హాజరవుతున్న పోలీసు సిబ్బందికి, ఫైన్ విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ప్రకటనలో మాట్లాడుతూ ముందుగా ట్రాఫిక్ నిబంధనలు పోలీసులుగా మనం పాటించి, ఇతరులకు చెప్పాలని అన్నారు. ఇటీవలి కాలంలో అనేక మంది పోలీసులు హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఒక చిన్న తప్పిదం కుటుంబాన్ని రోడ్డున పడేసే పరిస్థితి తెస్తుందన్నారు. హెల్మెట్ తలకు మాత్రమే కాదు, మొత్తం కుటుంబానికే రక్షణ ఇస్తుందని అన్నారు. కావున విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు.

**వాహనాదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

వాహనాదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్ బ్లెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడప కూడదని అన్నారు. అతివేగం ఆనందాన్నివ్వొచ్చు కానీ, అదే వేగంతో ప్రమాదానికి దారి తీయవచ్చు అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే సంబంధిత వాహన యజమానులు, తల్లిదండ్రులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.



# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్**

**అల్లాదుర్గం నవంబర్ 24 (జనంసాక్షి)**
అల్లాదుర్గం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ,వేద ప్రకాష్ రెడ్డి, ఎంపిఓ,లింగ ప్ప ,తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం వందేమాతరం

**బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 24 :** బ్రిటీష్ తెల్లదొరల చేతిలో బంది అయిన భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసిన వందేమాతరం గీతం 150ఏళ్ళు పురస్కరించుకుని సోమవారం రోజు చేర్యాల మండలంలో బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆద్వర్యంలో స్థానిక అంగడి బజార్ వద్ద విద్యార్థుల తో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందే మాతరం గీతం ఆలపించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో అనేక మంది ప్రజలు ముందుండి పోరాడే విధంగా స్ఫూర్తిగా నిలిపి లక్షలాది మంది యువత దేశమాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి దేశం కోసం అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్ఫూర్తి వంతమైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరిలో మరొసారి దేశభక్తిని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ దేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్ఫూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో దేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు మన్నే సత్యవర్ధన్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దిలింగం,కొట్టే చంద్రమౌళి,కుర్రారం బాల్ నర్సయ్య, అవుశెర్ల నరసింహులు,ఆరేళ్ల సురేందర్,గుడ్ల అంజయ్య ,వెలుగుల వినయ్,మండల ఉపాధ్యక్షులు కేతోజు చంద్రశేఖర్ ,మండల కార్యదర్శి గంధాల సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కేతోజు సాయి కుమార్ చారి,మారబోయిన మహేష్,నరేష్, గుంటి రాములు తదితరులు పాల్గొన్నారు.



# చీరల పంపిణీ



**నవంబర్ 24, జనం సాక్షి:**
అక్కనపేట మండలం గౌరవెల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలకు మహిళా సంఘాల సభ్యులకు సోమవారం ఏపీఎం సురేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు చీరలు అందుకొని చాలా సంతోషపడ్డారు. కాంగ్రెస్ సర్కారు మహిళలకు పెద్దపీటా వేయడం ఆనందకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో చీరలు నాణ్యతగా ఉండేవి కావని ఇప్పుడు వచ్చిన చీరలు మంచి నాణ్యతగా డిజైన్ తో ఉన్నాయని అన్నారు. మాకు చీరలు అందించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చీకట్ల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాంద్రాల దాము, సోషల్ మీడియా నాయకుడు మంద పరుశు రాం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి సదానందం, సిఏ జ్యోతి, కార్యదర్శి నిర్మల, విఓ సంఘాల అధ్యక్షులు, మహిళా మణులు, తదితరులు, పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరలతో మహిళలకు ఆత్మగౌరవం

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 24 :**
చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం ఆద్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని, ప్రజా ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా అనేక పథకాలను, కార్యక్రమాలను అమలు చేస్తూ మహిళలను ఉన్నత స్థానంలో నిలపడమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపులే జీవితం ఆడియో రిలీజ్‌కు ఆర్టీఏ నెంబర్ పోషల్ రాజేష్‌కు ఆహ్వానం



**నారాయణపేట నవంబర్24 (జనం సాక్షి):** మహాత్మా జ్యోతిబా పులే జీవితం ఆధారంగా హిందీలో నిర్మితమైన సినిమాని తెలుగులో అనువదించి, తెలంగాణ ప్రజలమొత్తానికి చూపించి, వారి యొక్క విశిష్టత, బిసిలకు సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం అందరికి తెలుపవలసిన అవసరం ఉందని అన్నారు.పోషల్ రాజేష్ మాట్లాడుతూ ఈ సందర్భంగా, మహాత్మా జ్యోతిబా పులే 135వ వర్ధంతి సందర్భంగా తెలుగులో అనువదించిన సినిమా యొక్క ఆడియో రిలీజ్ కార్యక్రమం నిర్వహించనకు ఆహ్వానం అందినట్లు వారు తెలిపారు. ఈనెల 28, సా.5.00 గంటలకు ప్రసాద్ ల్యాబ్స్ జరుగనున్న ఈ ఆడియో రిలీజ్ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ భూములు కబ్జా



**గద్వాల టౌన్ నవంబర్ 24 జనంసాక్షి :** గద్వాల జిల్లా కేంద్రంలోని పిలిగుండ్ల కాలనీలో కొందరు ప్రభుత్వ 10% భూములను, రోడ్లను కబ్జా చేసి ఏమీ తెలియని అమాయక వ్యక్తులకు అమ్ముతున్నారని కాలనీవాసులు జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పిల్లిగుండ్ల కాలనీ ఏర్పడి దాదాపుగా 20 సంవత్సరాలు అవుతుందని కానీ ఇప్పటివరకు అభివృద్ధికీ ఆమడ దూరంలో ఉందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా కాలనీ నుండి గద్వాల పట్టణానికి వెళ్లే రోడ్లు గుంతలమయంతో ఉన్నాయని వర్షాలు వచ్చినప్పుడు చాలామంది కింద పడి దెబ్బలు తాకాయని,ప్రమాదాలు జరిగినప్పుడు లేదా కడుపుతో ఉన్న మహిళలు ఎమర్జెన్సీ డెలివరీ కొరకు 108 అంబులెన్స్ రావడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని అన్నారు.గతంలో మిషన్ భగీరథ కనెక్షన్ కొరకు మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగామని ఇప్పటివరకు కూడా కొళాయి కనెక్షన్లు కొన్ని నివాసాలకు ఇవ్వడం లేదని ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి త్రాగడానికి నీళు అందేలా చూడాలని అన్నారు. 2005 సంవత్సరంలో పిల్లిగుండ్ల కాలనీలో పట్టాలు ఇచ్చారని ఆ ఖాళీ స్థలాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఇంటి స్థలము ఏమిలేని వారినీ గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకు అర్హులుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల మద్దిలేటి,కె.ప్రసాద్ ఆచారి,యు.రాజు,ఎం. రమేష్,రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోండి

### అధికారి మంజుల



**నారాయణపేట నవంబర్ 24 (జనం సాక్షి) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో సోమవారం 9, 10వ తరగతి విద్యార్థులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మంజుల ఫ్రీ మెట్రీస్ స్కాలర్షిప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలి వాటికి సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు తెలియజేశారు.అర్హత కలిగిన ప్రతి విద్యార్థి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని చివరి 10-12- 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మధుసూదన్ భాను ప్రకాష్ నిర్మల పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల్లో లబ్ధికోసమే ఇందిరమ్మ చీరలు

## రెండేళ్లకు ఇందిరమ్మ గుర్తుకు వచ్చిందా..?

**సమాన జనాభా ప్రకారం మండలాల విభజన చేయాలి**

**జిల్లా కేంద్రంలో ఆస్పత్రి ఉండాల్సిందే..**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డికె. అరుణ విమర్శ**



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 24(జనం సాక్షి):** వచ్చే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో లబ్ది పొందాలని ఇందిరమ్మ చీరలు ఇందిరమ్మ ఇళ్ల పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని పాలమూరు ఎంపి డి కే అరుణ విమర్శిం చారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచాయి ఇన్నాళ్లు ఇందిరమ్మ గుర్తుకు రాలేదా ఎన్నికలు వస్తున్నాయని గుర్తుకు వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు. సోమవారం డికె.అరుణ నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ ఈ ప్రభుత్వాని కి చిత్తశుద్ధి లేదని ఉండివుంటే స్థానిక సంస్థల పదవి కాలం ముగిసిన వెంటనే నిర్వహిం చాల్సి ఉందన్నారు.కానీ రాష్ట్రం దివాళా తీయడంతో కేంద్రం నుంచి రావాల్సిన 3వేల కోట్ల నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కు వెళుతున్నారని అన్నారు.హామీలన్నీ తుంగలో తొక్కి ఎన్నికల్లో గెలువాలనే తపనతో ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ చీరల తాయిలా లు అందిస్తున్నదనీ విమర్శిం చారు.ప్రజలు వాస్తవాలు గుర్తించాలని కోరారు.విద్యా ర్థులు,మహిళలు, చేనేతకార్మికులు, రైతులు, వికలాంగులకు ఇచ్చిన హామీలను మరిచి పోయి ముతక 3 వందల రూపాయల చీరలు తీసుకుని కాంగ్రెస్ మద్దతు దార్లను గెలిపిస్తే ప్రజల తరపున ప్రభు త్వాన్ని నిలదీసే వారు ఉండ ని ప్రజలకు సూచించారు.దమ్ముంటే పాలమూరు జిల్లా లో రోడ్లు బాగు చేయాలని సవాల్ చేశారు.ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కాంగ్రెస్ కోసం కక్కుర్తి పడుతున్నదని ఘాటు విమ ర్శలు చేశారు. రిజర్వేషన్లు గందరగోళంగా ఉన్నాయని అన్నారు.ఈ ఎన్నికల కోసం కాంగ్రెస్ తీరు చూస్తే నవ్వొ స్తుందన్నారు.2011 జనాభా ప్రకారం ఎస్సీ,ఎస్టీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల,2024 సర్వే ప్రకారం వార్డ్ మెంబెర్స్ రిజర్వేషన్ల,పార్టీ పరంగా బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారనీ అన్నారు.పార్టీ గుర్తులపై సర్పంచులు గెలవరు, అలాంటప్పుడు పార్టీ పరంగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు.సి ఎం రేవంత్ రెడ్డి నాకు కొడంగల్ నారాయణపేట హైదరాబాద్ - సికింద్రా బాద్ ఎలానో అని ఇప్పుడు ఆ మాట ఏమైందనీ ప్రశ్నించా రు.ఒక్క మీ కొడంగల్ కు రోడ్లు వేసుకుంటే హైదరాబాద్ - సికింద్రాబాద్ లా మారిపో యినట్లేనా అని ప్రశ్నించా రు. ఈ జిల్లా వాసికి ముఖ్య మంత్రి అవకాశం వచ్చినా ఇక్కడి ప్రజలకు ఒరిగింది ఏముందనీ అన్నారు.ఒక్క మీ కొడంగల్ లో డబల్ లేన్, 4 లైన్ రోడ్లు వేసుకుంటే సరిపో తుందాఇలా అయితే గతంలో ఉన్న కెసిఆర్ కి మీకు తేడా ఏముందని ప్రశ్నించారు. మహబూబ్ నగర్,నారాయణపేట జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలేనని అందరికీ తెలుసు.గతంలో ఇక్కడి నుంచే రేవంత్ ఎమ్మె ల్యే గా పని చేశారు ఇప్పుడు ఏకంగా సి ఎం అయ్యారు ఆహొదాలో ఇచ్చిన మాట పాటించి ఉమ్మడి జిల్లాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నారాయ ణపేట జిల్లాలో పేరుకే పెద్ద అస్పత్రి అయినా సరిగా వైద్యం అందదనీ విమర్శించారు.వెంటనే జిల్లా కేంద్రంలో ఆస్పత్రి ఏర్పా టుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధి కారి కి సుచిస్తానని తెలిపారు.సమావేశంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండురెడ్డి , బి.కొం డయ్య,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధా న కార్యదర్శులు తిరుపతి రెడ్డి, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,బలరాంరెడ్డి పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

**సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహణ**

**జిల్లా నలుమూలల నుండి విచ్చేసి, నేరుగా ఎస్పీకి సమస్యలు తెలియజేసిన ఫిర్యాదుదారులు : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 24 (జనం సాక్షి) :** బాధితుల సమస్యల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీకి జిల్లా నలుమూలల నుండి సుదూర ప్రాంతాల వారు నేరుగా ఫిర్యాదులను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను తెలియజేసిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి ఫిర్యాదుల పట్ల వారి సమస్యల పట్ల వెంటనే సిబ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారము వచ్చిన పిర్యాదులలో పొలానికి సంబంధించి 7, గొడవలకు సంబంధించి 2, భర్త హారాస్మెంట్ సంబంధించి 2, ప్లాట్ ఇష్యూ సంబంధించి 1, దొంగతనం సంబంధించి 1, ఇతర విషయాలకు సంబంధించి 3, మొత్తం 16 ఫిర్యాదులు అందాయి అని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల డి.ఎస్పీ. వై మొగిలయ్య, గద్వాల,అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, జి.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడపరాదు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్**



**రేవల్లి, నవంబర్ 24 (జనంసాక్షి) :** మైనర్లు వాహనాలు నడపరాదని వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. సోమవారం గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా చట్టప్రకారంగా శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా ఫోక్సో చట్టం గురించి వివరిస్తూ ఫోక్సో జెండర్ న్యూట్రల్ యాక్ట్ కాబట్టి మైనర్ బాల బాలికలపై లైంగిక వేధింపులు చేసిన వ్యక్తులు ఫోక్సో చట్ట ప్రకారం శిక్షఅర్హులు అవుతారని తెలియజేశారు. విద్యార్థులు వినోదం, సందేశాత్మకమైన, నీతి కథలు వంటి పుస్తకాలను చదవడం వలన సమయస్ఫూర్తి పెరుగుతుందని తెలియజేశారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రఘు, శ్రీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.